## అద్వానీకి భారతరత్న ఎంపికపై మహిపాల్‌రెడ్డి హర్షం

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** మాజీ ఉపప్రధానమంత్రి–బిజెపి అగ్రనేత ఎల్‌కె.అద్వానీకి భారత ప్రభుత్వం దేశ అత్యున్నత పౌరపురస్కారం భారతరత్న ఎంపిక చేయడం పట్ల కేంద్రీయ చలనచిత్ర ధృవీకరణ మండలి (సీబీఎఫ్‌సీ) సభ్యులు కొమ్మిడి మహిపాల్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఘట్‌కేసర్‌లో ఆదివారం ఆయన మాట్లాడుతూ సమకాలీన రాజకీయ రాజనీతిజ్ఞులలో అద్వానీ ఒకరి, అట్టడుగు స్థాయి నుంచి దేశుప ప్రధానమంత్రిగా చేయడం వరకు ఆయన జీవితం ఎంతో ఉన్నతమైనదని పేర్కొన్నారు. దేశ హోంమంత్రిగా, సమాచార, ప్రసారశాఖ మంత్రిగా ప్రజలకు సేవలు అందించారని ఆయన పార్లమెంటరీ జోక్యాలు ఎంతో ఆదర్శ, ఆలోచనాప్రాయమని కొనియాడారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎక్స్ వేదికగా అద్వానీకి భారతరత్న పురస్కారం ఇవ్వబడుతుందనే విషయాన్ని ప్రకటించడం దేశప్రజల్లో సంతోషాని ్న నింపిందన్నారు. అద్వానీ జనసంఘ్, బిజెపి అధ్యక్షులుగా, రాజ్యసభ, లోక్‌సభల్లో ప్రతిపక్షనేతగా సమర్థవంతంగా పనిచేసి ఉక్కుమనిషిగా పేరుగాంచి ఆయన రామమందిరాన్ని నిర్మించడానికి 1990లో సోమనాథ్ నుంచి అయోధ్య వరకు రథయాత్ర నిర్వహించి రామజన్మ భూమి ఉద్యమంలో కీలకపాత్ర పోషించారని మహిపాల్‌రెడ్డి కొనియాడారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## ఎమ్మెల్యేను పరామర్శించిన మాజీ మంత్రి కేటీఆర్

**చేవెళ్ల, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :** చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్యను మాజీ ఐటీ శాఖ మంత్రి, బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పరామర్శించారు. నగరంలోని యశోద ఆసుపత్రిలో అనారోగ్యం కారణంగా ఎమ్మెల్యే కాలె యాదయ్య ఆసుపత్రిలో చేరారు. ఆదివారం మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎమ్మెల్యే కాలె యాదయ్యను యశోద ఆసుపత్రిలో కలిసి పరామర్శించారు. అనంతరం ఎమ్మెల్యే కాలె యాదయ్యను ఆరోగ్య విషయాలను అడిగితెలుసుకున్నారు.



ఎమ్మెల్యే కాలె యాదయ్యను ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకుంటున్న మాజీ మంత్రి కేటీఆర్

# రిసార్టుల్లో జార్కండ్ బీహార్ ఎమ్మెల్యేల క్యాంప్ రాజకీయాలు

**ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో గత మూడు రోజులుగా ఇతర రాష్ట్రాల ఎమ్మెల్యేల క్యాంప్‌రాజకీయాలు, భారీగా భద్రత ఏర్పాట్లు చేసిన తెలంగాణ ప్రభుత్వం**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్ పిబ్రవరి 4 (ప్రభాతవార్త)** గత మూడు నాలుగు రోజులుగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని పలు రిసార్టులు ఎమ్మెల్యేలకు క్యాంప్ శిబిరాలకు నిలయంగా మారాయి. జిల్లాలో జార్కండ్, బీహార్ రాష్ట్రాలకు చెందిన కాంగ్రెస్.జెఎంఎం,ఆర్‌జెడి తోపాటు ఇతర పార్టీలకు చెందిన పలువురు ఎమ్మెల్యేలు నేరుగా ఆయా రాష్ట్రాలనుంచి ప్రత్యేక విమానాల్లో శంషాబాద్ రాజీవ్‌గాంధీ విమానాశ్రయానికి చేరుకోవడం జరిగింది. వెనువెంటనే వారిని స్థానికంగా జిల్లాలోని పలు రిసార్టులకు తరలించారు. ప్రత్యేక వాహనాల్లో భారీ భద్రతతో వారిని స్థానికంగా ఉమ్మడి జిల్లాలోని శామీర్‌పేట లియోనియా రిసార్టుకు తరలించిన విషయం తెల్సిందే. ఇదిలా ఉండగా ఆదివారం మరో రాష్ట్రానికి చెందిన బీహార్‌కు చెందిన 22 మంది ఎమ్మెల్యేలను ఇబ్రాహీంపట్నం నియోజకర్గంలోని ఆగపల్లి సమీపంలోని సిరినేచర్స్ వ్యాలీ రిసార్టుకు ప్రత్యేక బస్సుల్లో తరలించారు.దీంతో జిల్లా వ్యాప్తంగా గత మూడు నాలుగు రోజులుగా జార్కండ్,బీహార్ రాష్ట్రాల ఎమ్మెల్యేలు రావడంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారి యోగ క్షేమాలతోపాటు తగిన వసతులు కూడా కల్పిస్తుందని సమాచారం, స్థానికంగా ఇబ్రాహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, మల్‌రెడ్డి రాంరెడ్డితో పాటు పలువురు రాష్ట్ర మంత్రులు కూడా ఈ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నట్లు తెలిసింది, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మెరకు ఈ ఈ ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం తరుపున వారికి స్వాగతం పలికినట్లు సమాచారం. జార్కండ్‌చెందిన ఎమ్మెల్యేలు బేగంపేట విమానాశ్రయానికి వచ్చి లియోనియా రిసార్టులో ఉండి తిరిగి స్వరాష్ట్రానికి చేరుకున్నారు. బీహార్ కాంగ్రెస్ ఎమ్మెల్యేల భద్రత విషయంలో ఇబ్రాహీంపట్నం సమీపంలోని సిరినేచర్స్ వ్యాలీ రిసార్టు వద్ద స్థానికంగా మహేశ్వరం డిసిపి సునీతారెడ్డి పర్యవేక్షణలో భారీగా పోలీసు బందోబస్తో ఏర్పాటు చేశారు. స్థానికంగా రిసార్టుకు వచ్చి పోయే వారిపై కూడా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు.



హైదరాబాద్ చేరుకున్న బీహార్ ఎమ్మెల్యేలు

**హైదరాబాద్ చేరుకున్న బీహార్ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు**

**శంషాబాద్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త**

బీహార్ రా ష్ట్రానికి చెందిన ఎమ్మెల్యేలు ఆదివారం సాయంత్రం శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌కి చేరుకున్నారు. బీహార్‌లో ఇటీవల జరిగిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో నితీష్‌కుమార్ ప్రభుత్వం మరోసారి బలపరీక్షకు దిగనుండగా కాంగ్రెస్ పార్టీతమ ఎమ్మెల్యేలను కాపాడుకోవడం కోసం హైదరాబాద్‌లో క్యాంపు ఏర్పాటు చేశారు. నీతీష్ కుమార్ విశ్వాస పరీక్ష ముగిసేవరకు కాంగ్రెస్ పార్టీ తమ ఎమ్మెల్యేలను హైదరాబాద్ శివారులోని రంగారెడ్డి జిల్లాలో ఎమ్మెల్యేలు కొన్ని రోజులు ఇక్కడే బస చేయనున్నారు.







విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న రంగారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షులు చల్లా నర్సింహ్మా రెడ్డి, చిత్రంలో ఈసి శేఖర్ గౌడ్ తదితరులు

## అధిష్టాన నిర్ణయాలు ధిక్కరిస్తే చర్యలు తప్పవు

**రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింమ్మారెడ్డి**

**ఇప్పటికే మర్రి నిరంజన్ రెడ్డిపై సస్పెండ్ వేటు**

**నేడో, రేపో విప్ జారీ**

**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** అధిష్టాన నిర్ణయానికి కట్టుబడి పని చేయాల్సిందే.. ధిక్కరిస్తే చర్యలు తప్పవని కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్లా నర్సింహ్మా రెడ్డి పేర్కొన్నారు. ఇప్పటికే ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్‌పర్సన్‌పై సొంత పార్టీ కౌన్సిలర్లు అవిశ్వాసాని జిల్లా కలెక్టర్‌కు నోటీసులు అందజేశారు. దీంతో జిల్లా కలెక్టర్ ఈ నెల 9న బలనిరూపణకు అదేశించారు.ఈ సందర్భంగా ఆయన మండల పరిధిలోని మంగల్‌పల్లిలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. పార్టీ నిర్ణయాలను ధిక్కరించిన ఆధిబట్ల కౌన్సిలర్ మర్రి నిరంజన్ రెడ్డిని పార్టీ నుండి సస్పెండ్ చేశామన్నారు. నేడో,రేపో విప్ జారీ చేయనున్నామని బలనిరూపణలో విప్‌ని ధిక్కరించి ఓటు వేస్తే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. పార్టీ నిర్ణయాలకు కట్టుబడి ఉండాలని సూచించారు. పార్టీ కౌన్సిలర్లకు సమస్యలు ఉంటే స్థానిక ఎమ్మెల్యేకు గాని జిల్లా అధ్యక్షులకు లేదా పార్టీ పిసిసి అధ్యక్షులకు తెలపాలని వారి సూచనల మేరకు నడుచుకోవాలని సూచించారు. పార్టీ నిర్ణయించిన వారికే మద్దతు తెలపాలి లేదంటే క్రమశిక్షణ చర్యలు తప్పవన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో అవిశ్వాస నోటీసులు అందజేసిన తుర్కయాంజాల్, పెద్దంబర్‌పేట్, ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలకు సంబంధించి తమ పార్టీ కౌన్సిలర్లతో ఫోన్ ద్వార మాట్లాడినట్లు తెలిపారు. పార్టీ నిర్ణయాలను ధిక్కరించిన వారికి భవిష్యత్తులో ఏలాంటి టికెట్లు కేటాయించమని, వారికి పార్టీలో భవిష్యత్తు ఉండదన్నారు. స్థానిక ఎమ్మెల్యే నిర్ణయం మేరకు నడుచుకొవాలని చెప్పారు. ఈ సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు ఈసి శేఖర్ గౌడ్ (మామ), ధన్‌రాజ్ గౌడ్, మాజి సర్పంచ్ బంగారిగళ్ళ శేఖర్, జైపాల్ రెడ్డి, విజయ శేఖర్ రెడ్డి, చిరంజీవి, రామలింగం, కొత్త యాదగిరి, బోసుపల్లి వీరేష్ తదితరులున్నారు.

## పట్నం చైర్‌పర్సన్‌పై అవిశ్వాసానికి గ్రీన్‌సిగ్నల్

**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** ఇబ్రహీంపట్నం మున్సిపాలిటి చైర్‌సర్సన్ కప్పరి స్రవంతిపై అవిశ్వాసానికి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. బలనిరూపణకు గాను ఈ నెల 16వ తేదిని ఖరారు చేస్తు జిల్లా కలెక్టర్ నిర్ణయం తీసుకున్నారు. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ చైర్‌పర్సన్‌పై అవిశ్వాసం వ్యక్తం చేస్తు 17 మంది కౌన్సిలర్లు గత నెల 8న జిల్లా కలెక్టర్‌కు తీర్మాణ ప్రతిని అందజేశారు. ఆతరువాత 17 మందిలో 15 మంది అసమ్మతి కౌన్సిలర్లు గోవాలోని రహస్య ప్రదేశాల్లో క్యాంపుకు వేళ్లారు. మరోవైపు చైర్‌పర్సన్ వర్గం అవిశ్వాసం వీగేలా జోరుగా ప్రయత్నాలు చేస్తున్నారు. అవిశ్వాసం వీగడానికి సహకరించిన అవిశ్వాస కౌన్సిలర్లకు ప్రత్యేక నజరానలు ప్రకటిస్తున్నట్లు సమాచారం. మున్సిపాలిటీ ఎన్నికల్లో చైర్‌పర్సెన్ బిఆర్ఎస్ పార్టీ నుండి గెలిచింది. మున్సిపాలిటిలో బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ల అధిక్యం ఉండటంతో అప్పటి ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి సూచన మేరకు కప్పరి స్రవంతి చైర్‌పర్సెన్ పీఠంపై కూర్చుంది. కొద్ది రోజులకు ఎమ్మెల్యేకు చైర్‌పర్సెన్ కుటుంబ సభ్యులకు ఏర్పడిన విబేధాలతో అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీలో తీర్థం పుచ్చుకున్నారు. అప్పటి నుండి బిఆర్ఎస్ కౌన్సిలర్లు అమెపై అవినీతి ఆరోపణలకు దిగారు. అమె పార్టీ మారగానే అవిశ్వాసానికి సిద్దమయ్యారు. కాగా అవిశ్వాసం పెట్టిన 17 మందిలో ఇద్దరు బిజెపి. మిగితా 15 మంది కౌన్సిలర్లు ఉన్నారు. అవిశ్వాసం నెగ్గాలంటే 16మంది కౌన్సిలర్లు మద్దతు తెలపాలి. కాని అవిశ్వాసం పెట్టిన 17 మందిలో ఇద్దరు చేజారినా అవిశ్వాసం వీగే అవకాశం ఉంటుంది.సీతారాంపెట్ వార్డుకు బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ కొండ్రు శ్రీలత రాంబాబు చైర్‌పర్సెన్ పీఠం దక్కించుకొవడానికి ఆశిస్తున్నట్లు జోరుగా చర్చలు జరుగుతున్నాయి. చైర్‌పర్సెన్ అవిశ్వాసం వీగడానికి విశ్వప్రయత్నాలు చేస్తున్నారు.

## కరాటేలో మేడ్చల్ విద్యార్థులకు పతకాలు

**మేడ్చల్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :** మేడ్చల్ ఆడపిల్లలంటే కేవలం చదువులోనె కాదు యుద్ద కళల్లో కూడ రాణించగలరని నిరూపించారు. రాష్ట్రంలోని కరీంన గర్ పట్టణంలో గల అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో జరిగిన ఇండో నేపాల్ కరాటే చాంపియన్ షిప్ 2024 టోర్నమెంట్‌లో మేడ్చల్ చెందిన యూనివర్సల్ 369 అకాడమీ ఆద్వర్యంలో విద్యార్థులు పాల్గొన్నారు. ఈపోటీల్లో పాల్గొన్న విద్యార్థులు ప్రతిభ కనబర్చిన పథకాలు సాధించారు. అందులో 24 మందికి బంగారు పథకాలు రాగా 12 మందికి సిల్వర్ పథకాలు వచ్చాయి. పతకాలు సాధించిన విద్యార్థులను యూనివర్సల్ 369 అకాడమీ ఫౌండర్ గద్దం సాయి కుమార్, టీం కోచ్ అక్షయ, మంజుశ్రీ, వరుణ్‌తేజ్ తదితరులు అభినందించారు



కరాటేలో పతకాలు సాధించిన మేడ్చల్ విద్యార్థులు



మల్లన్న స్వామి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

## కన్నుల పండుగగా జరిగిన మల్లన్న జాతర

**శంషాబాద్ ఫిబ్రవరి4,ప్రభాతవార్త :** శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని మల్లన్న గడ్డలో జాతర కార్యక్రమం కన్నుల పండుగగా జరిగింది. ఉదయం నుండి భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. యాదవులు సాంప్రదాయ బద్దంగా స్వామివారికి పూజలు నిర్వహించారు.శ్రీ మల్లన్న స్వామి జాతర కార్యక్రమంలో రాజేం ద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్,వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్,సింగిల్ విండో మాజీ చైర్మన్ మహేందర్ రెడ్డి,స్థానిక కౌన్సిలర్ సంజయ్ యాదవ్,పిల్లన గోయిల నాగేష్ యాదవ్,కిరణ్ యాదవ్,మానుక రాజు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

**పూజలో పాల్గొన్న బిజెపి నాయకులు**

మల్లన్న జాతర కార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.మైలార్‌దేవ్‌పల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బక్క వేణుగోపాల్,కిసాన్ మోర్చా కార్యదర్శి నాన్నవాళ్ల కుమార్ యాదవ్,మండే కుమార్ యాదవ్,ఆలయ కమిటీ సభ్యులు దేవిరెడ్డి రఘునాథ్ రెడ్డి,మునగాల రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



మల్లన్న స్వామి జాతరలో పాల్గొన్న కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డి

## ఉద్యమకారుల కోసం సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి

**తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ చీమ శ్రీనివాస్**

**చేవెళ్ల, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :** తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడిన ఉద్యమకారుల కోసం సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ ఫోరం రాష్ట్ర చైర్మన్ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యకారుల ఫోరం చేవెళ్ల నియోజకవర్గం ఇన్‌చార్జి రాము అధ్యక్షతన చేవెళ్ల మండల కేంద్రంలోని కేజీఆర్ గార్డెన్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞత సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గత ప్రభుత్వం ఉద్యకారులను పట్టించుకోలేదన్నారు. ఉద్యమ ద్రోహి కేసీఆర్‌కు వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కూడా గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రం కోం పోరాడిన ఆచార్య కోదండరాంను చట్టసభల్లో అడుగుపెట్టకుండా బీఆర్ఎస్ నేతలు కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు.కేసీఆర్ రెండు సార్లు ముఖ్యమంత్రి అయ్యాక వ్యవస్థలన్నీ నేను నిర్వీర్యం చేవారని, రాష్ట్ర ఆర్థిక పరిస్థిని అదోగతి పాలు చేశారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యకారులందరినీ తలెత్తుకుని చూసేలా చేయాలని, ఎస్‌ఐఆర్‌తో సంబంధం లేకుండా 250 గజాల ఇంటి స్థలం కేటాయించాలని కోరారు.తెలంగాణ ఉద్యకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ఉద్యమకారులందరికి అందేలా చూస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు జ్యోతిరెడ్డి, జిల్లా అధ్యక్షుడు యాదిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఇన్‌చార్జి పామెన భీంభరత్.బండారి ఆగిరెడ్డి,దేవర వెంకట్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, శ్యామల, రాములు, మల్లేష్, సురేందర్‌రెడ్డి, రమేష్, నాగార్జునరెడ్డి,పండిత్‌రావు, అశోక్, శివకుమార్, బాబా లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

**స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్**

**కొడంగల్,ఫిబ్రవరి 4ప్రభాతవార్త** ఆర్యవైశ్యుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పీకర్ గడ్డం ప్రసాద్ అన్నారు.ఆదివారం కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలోని రాఘవేంద్ర గార్డెన్‌లో ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుల కట్కం శివకుమార్‌గుప్త అధ్యక్షతన నిర్వహించిన వికారాబాద్ జిల్లా ఆర్యవైశ్య మహసభకు అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్,జడ్పీచేర్మేన్ సునితామహేందర్‌రెడ్డి, సీఎం రేవంత్‌రెడ్డి సోదరుడు ఎనుముల తిరుపతిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి,కొడంగల్, తాండూర్, వికారాబాద్ మున్సిపల్ చేర్మేన్‌లు జగదీశ్వర్‌రెడ్డి, స్వప్న పరిమళ్ళ,చిగుళ్ళపల్లి మంజుల,జడ్పీవైస్‌చేర్మేన్ విజయ్‌కుమార్,కొడంగల్ ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్‌లు ముఖ్య అతిధులుగా హాజరైయ్యారు.సమావేశంలో వాసవిమాత, కన్యకాపరమేశ్వరీ మాత చిత్రపటాలకు జ్యోతిప్రజ్వలన చేపట్టారు.ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం అద్వర్యంలో గత రెండు సంవత్సరాలుగా చేపట్టిన కార్యక్రమాలపై సంఘం మాజీ అధ్యక్షులు వివరించారు. అనంతరం జిల్లా ఆర్యవైశ్య మహసభ,మహిళా సంఘం,యువజన సంఘం వాసవి సేవాదళ్ నూతన కార్యవర్గ సభ్యులచే సంఘం రాష్ట్ర నాయకులు ప్రమాణస్వీకారం చేయించారు.అనంతరం నూతన కార్యవర్గ సభ్యులను సన్మానించారు.కార్య క్రమానికి ముఖ్య అతిధులుగా హజరైన స్పీకర్ ప్రసాద్‌కుమార్, జడ్పీచేర్మేన్ సునితామహేందర్‌రెడ్డిలను సంఘం అద్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతు సంఘం అద్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలను చేపడుతుండడం అభినందనీయమన్నారు.ఆర్యవైశ్యులు వ్యాపార రంగాలతో పాటు విద్య,వైద్య,రాజకీయ రంగాల్లో రాణించేందుకు ముందుకు రావాలన్నారు. సమావేశంలో ఆర్‌బీఎల్ ఎండీ బుయ్యాని శ్రీనివాస్‌రెడ్డి, యాలాల ఎంపీపీ బాలేశ్వర్‌గుప్త,కల్వ సుజాత,అకారపు భ్రులింగం గుప్త,నందారం ప్రశాంత్‌గుప్త,నందారం శ్రీనివాస్‌గుప్త,సాహు శ్రీలత లక్ష్మీకాంత్‌గుప్త,ఉప్పల శారదగుప్త,కాచం సుష్మ,సంఘం నాయకులు కోస్గీ తిప్పయ్యగుప్త, కోట మురళీకృష్ణగుప్త,పోలనవీన్‌గుప్త లతో పాటు జిల్లాలోని వివిధ మండలాల ఆర్యవైశ్య సంఘం జిల్లా ప్రతినిదులు,సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**అట్టహాసంగా ఆర్యవైశ్య సంఘం జిల్లా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం**

ఆర్యవైశ్య సంఘం జిల్లా నూతన కార్యవర్గ సభ్యులు ప్రమాణస్వీకారం అట్టహసంగా కొనసాగింది.ఎన్నికల అధికారిగా తెలంగాణా రాష్ట్ర ఆర్యవైశ్య మహసభ కార్యదర్శి అర్థం లక్ష్మయ్యగుప్త వ్యవహరించగా జిల్లా అధ్యక్షులుగా కొడంగల్‌కు చెందిన కట్కం శివకుమార్‌గుప్త, ప్రధాన కార్యదర్శిగా మలె లక్ష్మణ్‌గుప్త,కోషాధికారిగా ఆకారపు రాజుగుప్త,అదనపు కార్యదర్శిగా కట్కం వీరేందర్‌గుప్త, అర్గనైజింగ్ సెక్రటరీగా కొకుంట్ల కృష్ణకుమార్‌గుప్తల తో పాటు సంఘం వివిధ అనుబంధ సంఘాల సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు.నూతనంగా ఎన్నికైన సంఘం జిల్లా అధ్యక్షులు కట్కం శివకుమార్‌గుప్త మాట్లాడుతు జిల్లాలో ఆర్యవైశ సంఘం బలోపేతంతో పాటు ఆర్యవైశ్యుల సంక్షేమానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు.



సమావేశంలో స్పీకర్ ప్రసాద్‌కుమార్‌ను సన్మానిస్తున్న ఆర్యవైశ్య సంఘం సభ్యులు

## మూడుచింతలపల్లి గ్రామానికి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు

**శామీర్‌పేట, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త**

మూడుచింతలపల్లి గ్రామానికి ఐదేళ్ల పాటు సర్పంచుగా జామ్ రవి పని చేసి అందరి సహకారంతో పలు అభివృద్ది పనులు చేపట్టి రాష్ట్ర స్థాయిలో గుర్తింపును తీసుకవచ్చి రాష్ట్ర స్థాయి అవార్డును సాధించి అందరి మన్ననలు పొంది ఘనంగ సన్మానం పొందారు. ఆదివారం మూడు చింతలపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచుగా ఐదేళ్ల పాటు సేవలు అందించిన జామ్ రవిని ముందుగా ఘనంగ సన్మానించారు. ఆ తరువాత పాలకవర్గం సర్పంచు,ఉపసర్పంచు, వార్డుసభ్యులు, కోఆప్షన్ సభ్యుల పదవీ కాలం పూర్తి చేసుకున్న సందర్భంగ ఆ గ్రామ పెద్దలు, గ్రామ మాజీ సర్పంచు కె.మధుసూదన్‌రెడ్డి వారిని ఘనంగ సన్మానించారు. గ్రామాభివృద్దితో పాటు మూడుచింతలపల్లి దత్తత గ్రామంగ, నూతన మండల కేంద్రంగ రాణించబడి రాష్ట్ర స్థాయిలో అవార్డును సర్పంచు జామ్ రవి సాధించటం మంచి గుర్తింపు తీసుకవచ్చారని పలువురు అభినందించి సన్మానించారు. ఏకగ్రీవ సర్పంచుగా ఎన్నికై ఐదేళ్లు పూర్తి చేసుకున్న జామ్ రవి కృషి అభినందనీయమని మాజీ సర్పంచు కె.మధుసూదన్‌రెడ్డి పేర్కొన్నారు. సర్పంచుగ తనకు అవకాశం రావటం పలు అభివృద్ది పనులు చేపట్టి రాష్ట్ర స్థాయిలో అవార్డు దక్కటం సంతోషంగ ఉందని అందరి సహకారంతో అభివృద్దికి పనిచేశానని దన్యవాదాలు తెలియజేశారు. గ్రామపంచాయతీ పాలకవర్గం ప్రజాప్రతినిధులు, అధికారులు,సిబ్బంది, గ్రామ ప్రజలు అభివృద్దికి సహకరించారని జామ్ రవి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు వి.మురళీగౌడ్, ఎంపిటిసి పి.నాగరాజు, గ్రామ మాజీ ఉపసర్పంచు మురళీగౌడ్ పాల్గొన్నారు.



రాష్ట్ర స్థాయి అవార్డు సాధించి పదవి విరమణ చేసిన జామ్ రవిని ఘనంగ సన్మానించిన గ్రామ మాజీ సర్పంచు మధుసూదన్‌రెడ్డి, పాల్గొన్న మండల నాయకులు మురళిగౌడ్

# సుధీర్‌రెడ్డి, వజ్రేశ్‌యాదవ్‌పై బీఆర్ఎస్ ఆరోపణలకు ఖండన



మాట్లాడుతున్న మండల కాంగ్రెస్ అధ్యక్షులు రాజేశ్ తదితరులు

**ప్రజలలో వ్యతిరేకతతోనే బీఆర్ఎస్ ఓటమి: రాజేశ్**

**మల్లారెడ్డి, బీఆర్ఎస్ నేతల కబ్జాలపై ఫిర్యాదు చేస్తాం**

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** బీఆర్ఎస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఇచ్చిన వాగ్దానాలను తీర్చకపోగా నియంతపాలనకు ప్రజలు విసుగుచెంది ఓడించినా ఆపార్టీ నాయకులకు బుద్దిరాలేదని మండల కాంగ్రెస్ అధ్యక్షులు కర్రె రాజేశ్ అన్నారు. ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడ అనుబంధ గ్రామం మక్తాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పార్టీ నాయకులతో కలిసి మాట్లాడారు. బీఆర్ఎస్ విజయోత్సవ సభలో మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షులు వజ్రేశ్‌యాదవ్‌లపై ఎమ్మెల్యే మల్లారెడ్డి, సంజీవరెడ్డి, దయాకర్‌రెడ్డిలు అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని వారు ఖండించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు రేషన్‌కార్డులు, డబుల్‌బెడ్‌రూమ్, దళితబంధు, బీసీ బంధులు ఇవ్వకుండా ఏళ్ల తరబడి మభ్యపెట్టడంతో తీవ్ర వ్యతిరేకత కారణంగా ఓటర్లు తగిన గుణపాఠం చెప్పి అధికారంలోంచి దింగి కాంగ్రెస్‌కు పట్టం గట్టారని పేర్కొన్నారు. సుధీర్‌రెడ్డి పుణ్యానా పలు రాజకీయ పదవులు పొందిన సంజీవరెడ్డి, దయాకర్‌రెడ్డిలు చేసిన మేలు మరచి మల్లారెడ్డికి అమ్ముడుపోయి బ్రోకర్లుగా మారి ఆయనపై తప్పుడు విమర్శలు చేయడం సరికాదన్నారు. మేడ్చల్ నియోజకవర్గంలో 99 శాతం మంది బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు ఉన్నా మల్లారెడ్డి కేవలం 32 వేల మెజారిటీతో గెలుపొందడం సిగ్గుచేటన్నారు. డబ్బులు వెదజల్లి మల్లారెడ్డి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారని వజ్రేశ్‌యాదవ్‌కు ప్రజల్లో ఆధరణ ఏమి తగ్గలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి రెండు నెలలు కూడా కాకముందే హామీలు నెరవేర్చడం లేదని బీఆర్ఎస్ నేతలు ఆరోపించడం అర్థరహితమన్నారు. ఎమ్మెల్యే మల్లారెడ్డి, నేతలు ఆక్రమించిన భూములు, ప్లాట్లపై ఫిర్యాదులు చేసి తగిన విచారణ జరిపించి బాధితులకు న్యాయం చేసేలా కాంగ్రెస్ పనిచేస్తుందన్నారు. మల్లారెడ్డి మంత్రిగా ఉన్నా ఏమి నిధులు తేలేదని ఆయన పాలనలో మేడ్చల్ నియోజకవర్గం అభివృద్దిలో వెనుకబడిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి తెలియజేసి నియోజకవర్గ అభివృద్దికి రూ.10 కోట్లు కేటాయించేలా సుధీర్‌రెడ్డి, వజ్రేశ్‌యాదవ్‌లు కృషి చేస్తున్నారని తెలిపారు. ఇకనైనా మల్లారెడ్డి, బీఆర్ఎస్ నేతలు అధికారం కోల్పోయి మతిభ్రమించి మాట్లాడకుండా తప్పుడు ఆరోపణలు చేయడం మానుకోవాలని రాజేశ్ హితవు పలికారు. ఈసమావేశంలో మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లె బాబురావుగౌడ్, ప్రధానకార్యదర్శి మెట్టు నర్సింహ్మా, కోశాధికారి బండ్లగూడెం అనిల్‌కుమార్‌గౌడ్, వార్డుసభ్యులు రడమల్ల బోజిరెడ్డి, సహకార సంఘం డైరెక్టర్లు గోపు బాల్‌రాజ్‌యాదవ్, కొమిరెడ్డి ఉదయ్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి కందుల కుమార్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కేశపావుల వినోద్‌కుమార్, మండల పార్టీ అధికార ప్రతినిధి కంట్లం ఓంప్రకాశ్, ఎస్‌సీ సెల్ అధ్యక్షులు మహేశ్, గ్రామశాఖ అధ్యక్షులు కట్ట అంజనేయులుగౌడ్, నత్తి కృష్ణ, సల్మాన్‌ఖాన్, మధు, గంగి శంకర్, సామల అమరేందర్, మాజీ వార్డుసభ్యులు కప్పరి భాస్కర్‌గౌడ్, నాయకులు నక్క నర్సింహ్మా, కంచర్ల వెంకట్‌రెడ్డి, బిలకంటి దావిద్‌రెడ్డి, మల్లారెడ్డి, పులకంటి దామోదర్‌రెడ్డి, సిద్దగోని నర్సింహ్మాగౌడ్, మంచాల క్రాంతికుమార్, జ్ఞానేశ్వర్, శ్రీమంత్‌రెడ్డి, వెంకటేశ్ యాదవ్, అంబటి అజయ్ తదితరులు పాల్గొన్నారు.



సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న మాజీ హోంగార్డులు

## సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం

**కొడంగల్ రూరల్, ఫిబ్రవరి 4 (ప్రభాతవార్త):** సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి మాజీ హోంగార్డులు కే.నాగప్ప, జే.నగేశ్, ఖాసీం, నర్సిములు, ఎండీ.అక్బర్ హుసేన్, నర్సిములు తదితరులు క్షీరాభిషేకం చేశారు. ఇంద్రవెల్లి బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి మాజీ హోంగార్డులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర డీజీపీకి ఆదేశాలు జారీ చేయడం హర్షణీయం అన్నారు. ఆదివారం స్థానిక అంబేడ్కర్ చౌరస్తాలో వారు సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. గత ప్రభుత్వ హాయంలో సీఎంగా ఉన్న కేసీఆర్ తమను పట్టించుకోలేదని, ప్రస్తుత ముఖ్యమంత్రి తమపై దయ ఉంచి విధుల్లోకి తీసుకోవాలని ఆదేశాలు ఇవ్వడం శుభపరిణామం అన్నారు.

## ప్లాస్టిక్ నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి: చైర్మన్



అన్నోజిగూడలో ప్లాస్టిక్ నిర్మూలనపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న చైర్మన్ కొండల్ రెడ్డి

**ఘట్‌కేసర్ రూరల్, ఫిబ్రవరి 4, ప్రభాత వార్త:** ప్లాస్టిక్‌ను నిర్మూలించి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పోచారం మున్సిపల్ చైర్మన్ బి. కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడ, హనుమాన్ నగర్, ఇంద్రనగర్, సాయినగర్ తదితర కాలనీల్లో ఆదివారం చైర్మన్ పర్యటించిపర్యావరణ పరిరక్షణకు ప్లాస్టిక్ వాడకాన్ని నిర్మూలించాలని కోరుతూ చైర్మన్ ప్రజలకు అవగాహన కల్పించారు. ప్లాస్టిక్‌కు బదులు జూట్ బ్యాగులను వాడాలని సూచించారు. దోమల నివారణకు చెరువులు, కుంటల్లో ఆయిల్ బాల్స్ వేస్తున్నామని అన్నారు. ఇంటి ఆవరణతో పాటు వీధులు పరిశుభ్రంగా ఉండేవిధంగా ప్రజలు మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని కోరారు. చైర్మన్‌తో పాటు కమిషనర్ పి. వేమన రెడ్డి, పర్యావరణ ఇంజినీర్ వాణి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## బస్సు సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యేకు వినతి



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

**చౌడాపూర్ ఫిబ్రవరి4,ప్రభాతవార్త :** షాద్‌నగర్ నుంచి చౌడాపూర్ మీదుగా మహబూబ్‌నగర్ వెళ్లే బస్సు సౌకర్యాన్ని పునరుద్ధరించాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు చౌడాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి వినతిపత్రాన్ని అందజేశారు.గతంలో షాద్‌నగర్ డిపో నుంచి చౌడాపూర్,మహబూబ్‌నగర్ బస్సును కరోనా సమయం నుంచి నిలిపివేశారు.చౌడాపూర్ చుట్టు పక్కల గ్రామాల ప్రయాణీకులకు ఇబ్బంది కలగకుండా బస్సును కొనసాగించాలని ఎమ్మెల్యేను కోరామని నెల చివరి వరకు బస్సు సౌకర్యం కల్పిస్తానని ఎమ్మెల్యే శంకర్ హామీ ఇచ్చారని కాంగ్రెస్ నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సలీం,వెంకటేష్,వినయ్ కుమార్,రాము భరత్,శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఉపాధిహామీ పథకంపై మండలస్థాయి సభ

**పూడూరు, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :** ఈ నెల 5వతేదీ(నేడు) సోమవారం రోజున పూడూరు మండల పరిషత్తు అభివృద్ధి కార్యాలయం ఆవరణలో జాతీయ గ్రామీణాభివృద్ధి సమాజిక తనిఖీలపై మం డల స్థాయి నివేదిక సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ ఉమా దేవి ఒక ప్రకటనలో తెలిపారు.మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకము తేది 1.4.2022 నుండి 31.3.2023 వరకు గ్రామ పంచాయతీల్లో జరిగినటువంటి పనులను తేది 18.1.24 నుండి4.2.24 వరకు సమాజిక తనిఖీ బృందం గ్రామాలను సందర్శించి పనులను తనిఖీచేసి సభలు నిర్వహించారని తెలిపారు.ఇట్టి పనులకు సంబంధించిన నివేదికపై తేది 5.2.24 నాడు ఉదయం 10గంటలకు మండల పరిషత్తు కార్యాలయం ఆవరణలో మండల స్థాయిసభను నిర్వహిస్తున్నామని,దీనికి మండలంలోని వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు,జాతీయ గ్రామీణ ఉపాధిహామీ కూలీలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## తాండూరు డిఎస్పీగా బాల గంగిరెడ్డి

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** వికారాబాద్ జిల్లా తాండూరు డిఎస్పీగా బాల గంగిరెడ్డి బదిలీపై వస్తున్నారని పోలీస్ వర్గాల సమాచారం...కడప జిల్లా పులివెందులకు చెందిన ఆయనను ఉన్నతాధికారులు ఇక్కడకు పంపిస్తున్నారు.ప్రస్తుత తాండూరు డిఎస్పీ శేఖర్ గౌడ్‌ను ఎక్కడకు బదిలీ చేస్తారో తెలియాల్సి ఉంది. సాదారణ బదిలీల్లో భాగంగానే మార్పు జరిగినట్లు సమాచారం.

## బీఆర్ఎస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశంను విజయంతం చేయాలి

**మహేశ్వరం, ఫిబ్రవరి ప్రభాతవార్త :** మహేశ్వరం నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశంను విజయవంతం చేయాలని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి తెలిపారు. ఈ నెల 6న ఉదయం 10 గంటలకు మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జిల్లెలగూడా(ఎస్.వై.ఆర్ గార్డెన్) సామ యాదిరెడ్డి గార్డెన్‌లో సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు విచ్చేస్తున్నారని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## 8న గురుకుల పాఠశాల మోడల్ పరీక్ష

**కొడంగల్,ఫిబ్రవరి 4ప్రభాతవార్త** గురుకుల ప్రవేశ పరీక్షకు హాజరవుతున్న విద్యార్థులకు ఈనెల 8న గురువారం కొడంగల్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మోడల్ పరీక్ష నిర్వహించనున్నట్లు పాతకొడంగల్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇల్లూరి క్రాంతికుమార్ తెలిపారు.4వ తరగతి చదువుతున్న తెలుగు, ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పరీక్ష నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.ఆసక్తి గల విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# పదవీవిరమణ పొందిన సర్పంచ్, వార్డు సభ్యులకు సన్మానాలు



చిట్టిగిద్దలో సన్మానం పొందిన సర్పంచ్ వార్డు సభ్యులు

**నవాబుపేట, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** గత నెల 31తో సర్పంచులు వార్డు సభ్యుల పదవికాలం ముగియండతో ఆయ గ్రామాల్లో సర్పం చులకు వార్డు సభ్యులకు గ్రామస్తులు అనుచరులు ఘనంగా సన్మాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆదివారం కూడా ఆయా గ్రామాల్లో సన్మాన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల మాజీ సర్పంచులు వార్డు సభ్యులు మాట్లా డుతూ గడిచిన పరిపాలనలో ఏదైనా పొరపాట్లు జరగి ఉంటే మన్నించాలని కోరారు. అదేవిధంగా పరిపాలనకు సహకరించిన ప్రజలకు వారు ధన్యవాదాలు తెలిపారు. గ్రామాల అభివృద్ధి సాధించాలంటే వా ర్డు సభ్యుల సహకారతోనే ఐదు సంవత్సరాలు గ్రామాల్లో సూప రిపాలన సాధ్యమైందని కొనియాడారు. గత ప్రభుత్వం స్థానిక సంస్థల రిజర్వేషన్లును పది సంవత్సరాలు పొడించిన నేపథ్యంలో ఐదు సంవత్సరాలు గతంలో చేసి రిజర్వేషన్స్ ప్రస్తుల ప్రభుత్వం కొనసాగిస్తుందా లేదా అనే విషయంలో స్పష్టత లేని నేపథ్యంలో సర్పంచులుగా కొనసాగిన వారు తిరిగి పోటీ చేసే విషయంలో సందిగ్ధం కొనసాగుతుంది. గత ప్రభుత్వం నిర్ణయాలను కొనసాగించే ప్రసక్తి ఉండదని తప్పకుండా స్థానిక సంస్థల రిజర్వేషన్స్ మారుతాయని కొందరు ఆశవాహులు బావిస్తున్న నేపథ్య కొనసాగుతుంది. ఈ తరుణంలో గ్రామాల్లో కొందరు ఆశవాహులు ప్రజలను మచ్చిక చేసుకునే యత్నం మొదలు పెట్టారు. అయితే గతంలో పదవులు అనుభవించిన వారు సహితం మరో అవకాశం కోసం సమాలోచనలు చేస్తున్నారు. ప్రస్తుత ప్రభుత్వం స్థానిక ఎన్నికల ప్రస్తావన తీయడంలేదు. రాబోయే లోక్ సభ ఎన్నికలపై దృష్టి సారించిన నేపథ్యంలో స్థానిక ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉన్నట్లు తెలుసోంది. ఆదివారం చిట్టిగిద్దలో నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్‌గా విధులు నిర్వహించిన మాజీ సర్పంచ్ శ్రీలతసుధాకర్‌రెడ్డి, ఉపసర్పంచ్ కృష్ణవేణిరమేష్, మాజీ కోఆప్షన్ సభ్యుడు ఖదీర్, యువనాయకులు నర్సింలు వార్డు సభ్యులు గోవర్ధన్, యేసయ్య ఉషమ్మ తదితరులు పాల్గొన్నారు.



మారుతీనగర్‌కాలనీ అసోసియేషన్ కార్యవర్గాన్ని సన్మానిస్తున్న మున్సిపల్ వైఎస్‌చైర్మన్ మాధవరెడ్డి



పంతునాయక్ దంపతులను సన్మానిస్తున్న విజయ్‌రాథోడ్, యువకులు

## మారుతీనగర్‌కాలనీ కార్యవర్గం ఎన్నిక..సన్మానం

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ శివారెడ్డిగూడ మారుతీ నగర్‌కాలనీ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. కాలనీ సభ్యులు సమావేశం నిర్వహించి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎంపిక చేసుకున్నారు. మారుతీనగర్ కాలనీ అధ్యక్షులుగా దయాకర్, ఉపాధ్యక్షులుగా బిక్షపతి, కె.రామకృష్ణ, ప్రధానకార్యదర్శిగా అశోక్, సంయుక్త కార్యదర్శులుగా రాజ్‌కుమార్, సంజీవ, కోశాధికారిగా ప్రవీణ్‌కుమార్, సలహాదారులుగా రమేశ్‌గౌడ్, కృష్ణమూర్తి, వెంకటేశ్వరరావు, లంబ శ్రీనివాస్‌లు ఎంపిక అయ్యారు. ఈసమావేశంలో వెంకట్ రాంరెడ్డి, రాజు, శ్రీరాములు, సాయిరెడ్డి, భాస్కర్‌రెడ్డి, కృష్ణయాదవ్, కిరణ్‌కుమార్, సిపైలెట్, నిరంజన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా మున్సిపల్ వైఎస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, స్థానిక కౌన్సిలర్ బండారి అంజనేయులుగౌడ్‌లు విచ్చేసి నూతన కమిటీ అధ్యక్షులు దయాకర్‌ను సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. కాలనీ అభివృద్ధికి అందరూ కలిసి కృషి చేయాలని తమ వంతు సహకారం ఉంటుందని వారు తెలిపారు.

## ఏయూ ఎన్‌సీసీ క్యాడెట్ల శిక్షణ పూర్తి



ఎన్‌సీసీ శిక్షణ పూర్తి చేసుకున్న క్యాడెట్లతో సీటీఓ మల్లేశ

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయంకు చెందిన ఎన్‌సీసీ క్యాడెట్లు శిక్షణ పూర్తి చేశారు. ఏయూకు చెందిన 26 మంది ఎన్‌సీసీ క్యాడెట్లు 2 సంవత్సరాల పాటు విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకొని ప్రాక్టికల్ పరీక్షలు ఇచ్చారు. సికింద్రాబాద్‌లోని బైసన్ మైదానంలో శనివారం ఎన్‌సీసీ క్యాడెట్లు తమ బి సర్టిఫికేట్ ప్రాక్టికల్ పరీక్షలకు హాజరయ్యారు. ఏయూ ఎన్‌సీసీ సీటిఓ డాక్టర్ చెన్నకేశ్ మల్లేశ క్యాడెట్లను అభినందించి మాట్లాడుతూ శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు భవిష్యత్‌లో మంచి అవకాశాలు ఉంటాయని తెలిపారు.

## మూడు దేవాలయాల పునర్నిర్మాణ పనులు



అమ్మవార్ల పునర్నిర్మాణ పూజలో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ పావని జంగయ్యయాదవ్, వైఎస్‌చైర్మన్ మాధవరెడ్డి

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ బాలాజీనగర్‌లో మూడు దేవాలయాల పునర్నిర్మాణ పనులు చేపట్టారు. శ్రీశ్రీశ్రీ మహంకాళీ, పోచమ్మ, మైసమ్మ అమ్మవార్ల ఆలయాలు చిన్నగా ఉండగా అభివృద్ధి చేయాలని నిర్ణయించి పునర్నిర్మాణ పనులు చేస్తున్నారు. ఆదివారం అమ్మవార్ల విగ్రహాలను తొలగించి కొత్త మందిరంలో పునప్రతిష్ట చేసే కార్యక్రమంలో భాగంగా నిర్వహకులు పూజలు చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్, వైఎస్‌చైర్మ న్ పలుగుల మాధవరెడ్డిలు పూజల్లో పాల్గొని మాట్లాడారు. ప్రజలు ఎంతో భక్తితో కొలిచే ముగ్గురమ్మల దేవాలయాలను పునర్నిర్మాణం చేసి అభివృద్ధి చేసేందుకు అందరూ కలిసి కృషి చేద్దామని వారు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్ బేతాల నర్సింగ్‌రావు, దేవాలయ నిర్వహకులు బర్ల అంజనేయులు, నాయకులు బర్ల హరిశంకర్, వెంకటేశ్, బర్ల రమేశ్, దయయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఉద్యోగికి విరమణ తప్పదు

**ఆమనగల్లు, ఫిబ్రవరి04, ప్రభాతవార్త:** ప్రతి ప్రభుత్వ ఉద్యోగస్థునికి నిర్ణీత గడువు తరువాత పదవి విరమణ పరిపాటేనని, కానీ వారు చేసిన ఉత్తమ సేవలకు ప్రజలలో మాత్రం స్థిరంగా నిలిచిపోతుందని యువజన సంఘాల ఐక్య వేదిక ప్రతినిధి విజయ్‌రాథోడ్ అన్నారు. ఆమనగల్లు మండలం మేడిగడ్డ తండా నుండి మొదటి ప్రభుత్వ ఉద్యోగం సాధించిన పత్యానాయక్ పదవి విరమణ చేశారు. బ్యాంక్ ఉద్యోగిగా సేవలు ప్రారంభించి అంచలంచెలుగా ఉన్నత స్థానానికి చేరుకుని నేడు పదవి విరమణ చేయడం గర్వకారణమని విజయ్‌రాథోడ్‌తోపాటు పలువురులు అభినందించారు. ఈసందర్భంగా వారు పత్యానాయక్ దంపతులకు శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో మేడిగడ్డ తండాకు చెందిన పలువురులు పాల్గొన్నారు.

## సేవాలాల్ ఉత్సవాలను జయప్రదం చేయండి

### గిరిజన సంఘాల నేత రవిందర్‌నాయక్



సమావేశంలో మాట్లాడుతున్న రవిందర్‌నాయక్

**ఆమనగల్లు, ఫిబ్రవరి04, ప్రభాతవార్త:** గిరిజన ఆరాధ్య దైవం సంతూ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు గిరిజన సంఘాలు ఏకాభిప్రాయం నిర్ణయించినట్లు గిరిజన సంఘాల రాష్ట్ర ప్రతినిధి, మేడిగడ్డ తండా నాయక్ రవిందర్‌నాయక్ అన్నారు. ఆదివారం ఆమనగల్లు పట్టణంలో మహారాజ్ జయంతి ఉత్సవాలపై సన్నాహాక సమావేశం నిర్వహించారు. వివిధ గ్రామాల గిరిజన సంఘాల నేతలు హాజరైనారు. ఈసందర్భంగా సంతు సేవాలాల్ జయంతి ఉత్సవాల నిర్వహణపై చర్చించి ఏకాభిప్రాయం నిర్ణయించారు. ఉత్సవాల నిర్వహణను గిరిజన సంప్రదాయం ఉట్టిపడేలా, అన్ని గిరిజన సంఘాలు, గిరిజన ప్రజానీకం పెద్ద ఎత్తున హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆమనగల్లు మున్సిపల్ చైర్మన్ రాంపాల్ నాయక్, నాయకులు మాజీ ఎంపీటీసీ పత్యానాయక్, దశరథ్‌నాయక్, శ్రీనునాయక్, శంకర్‌నాయక్, గేమ్లానాయక్, తెనాలి, సురేష్, సూర్య, అంబర్‌సింగ్, మల్లేశ్ తదితరులు ఉన్నారు.

## సర్దార్ పాపన్నకు 43వ వారం పూలమాళ

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** బహుజనుల అణిచివేత నుంచి విముక్తి కల్గించిన సర్దార్ పాపన్న పోరాటస్ఫూర్తి ఆదర్శప్రాయమని ఘట్‌కేసర్ మాజీ వార్డుసభ్యురాలు అబ్బగోని మీనా ఆనంద్‌గౌడ్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ పాపన్న చౌరస్తాలోని స్వర్గీయ సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి ఆదివారం 43వ వారం పూలమాళ కార్యక్రమం నిర్వహించారు. ఘట్‌కేసర్ పంచాయతీ మాజీ వార్డుసభ్యురాలు అబ్బగోని మీనా ఆనంద్‌గౌడ్ విచ్చేసి పాపన్నగౌడ్ విగ్రహానికి పూలమాళ వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా పాపన్న అందించిన సేవలను వారు కొనియాడారు. గౌడ సంఘం నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.



సర్దార్ పాపన్నకు పూలదండ వేస్తున్న మాజీ వార్డుసభ్యురాలు మీనా ఆనంద్‌గౌడ్ తదితరులు

## అనారోగ్య సమస్యల పట్ల అవగాహన పెంచుకుంటే వ్యాధులకు దూరంగా ఉండవచ్చు

### మాజీ ఎంపి కొడా విశ్వేశ్వర్‌రెడ్డి



దెబ్బడగూడలో ఉచిత వైద్యశిబిరంలో రోగులకు ఉచితంగా మందుల పంపిణీ చేస్తున్న మాజీ ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి నాయకులు

**కందుకూరు, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** ప్రజలు అరోగ్యంగా ఉంటేనే అనందమ య జీవితాన్ని సాదిస్తారని ప్రగతి బాటలో పయనిస్తారని మాజీ పార్లమెంటు సభ్యులు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. అదివారం మండల పరిదిలోని దెబ్బడగూడ గ్రామంలో జస్టిస్ కొండా మాదవరెడ్డి ఫౌడేషన్ అద్వర్యంలో జరిగిన ఉచితవైద్య శిభిరాన్ని స్తానిక ఎంపిపి మందజ్యోతిపాండు, ఎంపిటిసి ఎల్మటి లక్ష్మిదేవేందర్‌రెడ్డిలతో కలసి ప్రారంబించారు. ఈ సందర్బంగా ప్రజలకు అనేక రకాల వ్యాదులపై వైద్యపరీక్షలు నిర్వహించడంతో పాటు స్కానింగ్‌లు ఉచిత మందుల పంపినీ చేశారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతు గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు అనారోగ్య సమస్యలపైన అవగాహన లేకపోవడం అర్ధిక ఇబ్బందుల ప్రభావం వలన వ్యాది తీవ్రతను జఠిలం చేసుకుంటారన్నారు. ఈ విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రోగాలను నిర్లక్ష్యం చేయకుండా వైద్యుల సూచనలు సలహాలను తీసుకుని సకాలంలో తగు వైద్యసేవలు పొందాలన్నారు. తద్వారా సత్ఫలితాలు పొందవచ్చని సూచించారు. ప్రజా రోగ్య పరిరక్షణకై ప్రభుత్వాలు అందిస్తున్న సేవలతోపాటు సమాజంలో అరోగ్యం పట్ల అవగాహన ఉన్నవారు సామాజిక సేవా కార్యక్రమాలను అందిచాలని కోరారు. ప్రజారోగ్య పరిరక్షనకై జస్టిస్ కొండా మాదవరెడ్డి ఫౌడేషన్ ప్రత్యేక ప్రాదాన్యత ఇస్తుందని సూచించారు. ప్రజలు నాటు వైద్యానికి దూరంగా ఉండాలని పుష్టికరమైన అహరాన్ని తీసుకోవాలని గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలు రోజు శారీరక వ్యాయామాన్ని పొందుతారని దానిద్వారా ప్రజలు సాద్యమైనమేరకు మంచి అరోగ్యాన్ని పొందే అవకాశాలు ఉంటాయని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డా అరుందతి, డా సంతోష్, డా సయ్యద్, తోపాటు వైద్యసిబ్బంది, నాయకులు బిజెపి నియోజకవర్గం ఇన్‌చార్జి ఎల్మటి దేవేందర్‌రెడ్డి, కొంతం జంగారెడ్డి, కె సుదాకర్‌రెడ్డి, యస్ భూమిరెడ్డి, కె చెన్నారెడ్డి, ఎల్మటి అశోక్‌రెడ్డి, మల్లారెడ్డి, బండ రామంజి, బాబురావు, శ్రీశైలం, కె సందీప్, గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.



నాగసమందర్‌లో సిసిరోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న అనన్య

## సమస్యల పరిష్కారానికి కృషి : అనన్య

**ధారూర్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** గ్రామాల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కూతురు అనన్య అన్నారు. ఆదివారం మండల పరిధిలోని ధారూ ర్స్టేషన్ డీకే తండాలో రూ.10 లక్షలు, కుమ్మరిపల్లిలో రూ.5 లక్షలు, ధాదూర్‌లో రూ.10లక్షలు, నాగసమందర్‌లో 10 లక్షలతో గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపన చేశా రు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నిక ప్రచారంలో భాగంగా గ్రామాలలో పర్యటించినప్పుడు తన దృష్టికి వచ్చిన సమస్య లను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని అదుకు ప్రభుత్వం నుంచి అధికంగా నిధులు మంజూరు చేయించి గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అద్య క్షుడు విజయభాస్కర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల వైస్ అధ్యక్షుడు ము జఫర్, నాయకులు బాబాఖాన్, యూనుస్, అశోక్, బుజ్జయ్య గౌడ్ రా జేష్ ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

## యువత అన్ని రంగాల్లో రాణించాలి

### ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**జిల్లెడు చౌదరిగూడ, ఫిబ్రవరి 4,(ప్రభాతవార్త):** యువకులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఆదివారం జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలో నిర్వహించిన ప్రిమియమ్ లీగ్ సిజన్ 4క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంబించారు. ఈ సందర్భంగా క్రిడాకారులతో కరచాలం కలుపుతు శుభాకాంక్షలు తెలిఏపారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ క్రీడల వల్లన అనేక లాభాలు ఉన్నాయని ఆయన అన్నారు. క్రిడాకారులలో స్నేహాబందం ఎక్కువగా ఉంటుందని ఆయన పెర్కోన్నారు. వేరు వేరు ప్రాంతాలకు చెందిన వారు సైతం ఒకే ప్రాంతానికి చెందిన వారిలా ఉంటారని ఆయన తెలిపారు. క్రిడల వల్లన దేహ దారుడ్యంతో పాటు మానసిక ప్రశాంతత లబిస్తుందని ఆయన పెర్కోన్నారు. గెలుపు ఓటములను సమానంగ చూడాలని ఆయన క్రిడాకారులకు తెలిపారు. ఓటమి గెలుపుకు నాంది పలుకుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజు. బిసి సెల్ తాలుక అధ్యక్షుడు చంద్రశేఖర్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు వెంకటనర్సింహారెడ్డి, ఎంపిటిసిల సంఘం మండల అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి, మాజి వైస్ ఎంపిపి చంద్రబాబుగౌడ్, అశోక్, బెక్కం గిరిధర్‌గోపాల్, బెక్కం శశిధర్, నర్సింహులు,యాదయ్య, బాల్‌రాజు. చందునాయక్, మంగ్యానాయక్, అన్వర్, శ్రీను, అంజనేయులు, భరత్ పాల్గొన్నారు.

## రేపు బిఆర్ఎస్ పార్టీ విస్తృస్థాయి సమావేశం

### ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి మడుపు వేణుగోపాల్ - హాజరుకానున్న మాజీ మంత్రి కేటిఆర్

**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** రేపు ఇబ్రహీంపట్నం నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశాన్ని నిర్వహిచనున్నట్లు ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి మడుపు వేణుగోపాల్ తెలిపారు. ఈ కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా అధ్య క్షులు మాజి ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి, మాజి మంత్రి కేటిఆ ర్‌తో పాటు నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుం డి 25 మంది ముఖ్య కార్యకర్తలు, మున్సి పాలిటీలోని ప్రతి వార్డు నుండి 20మంది ముఖ్యకార్యకర్తలు హాజరు కావాలని కోరారు.

## 16న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

### ఏలమోని స్వప్న, సిఐటియు మండల కన్వీనర్ పోచమోని కృష్ణ



దేశవ్యాప్త సమ్మె, గ్రామీణ బంద్ కారపత్రాన్ని చూపిస్తున్న దృశ్యం

**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** బిజెపి అనుసరిస్తున్న కార్మిక, వ్యవసాయ కూలీలకు వ్యతిరేఖంగా ఈ నెల 16న తల పెట్టిన దేశ వ్యాప్త సమ్మె, గ్రామీణం బంద్‌ను జయప్రదం చేయాలని మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు ఏలమోని స్వప్న, సిఐటియు మండల కన్వీనర్ పోచమోని కృష్ణ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మధ్యాహ్న భోజన కార్మికులు కనీస వేతనాలు ఇచ్చి ఉద్యోగభద్రత కల్పించాలని డిమాండ్ చేసారు. మార్కెట్‌లో కోడి గుడ్డు ధర రూ.7.30పైసలుగా ఉండగా ప్రభుత్వం మాత్రం రూ.5 ఇస్తుందని దీంతో కార్మికులకు ప్రతి నెల రూ.2వేల నుండి 3వేల భారం పడుతుందని అవేదన వ్యక్తం చేసారు. పెరిగిన ధరలకు అనుగూణంగా కూరగాయల బిల్లులు పెంచాలని అదేవిదంగా ప్రతి నెల 5వ తేదీ లోపు మెస్ బిల్లులు, జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ జిల్లా కోశాధికారి సరిత, మండల నాయకురాళ్లు అలివేలు, స్వాతి, రంగమ్మ, జంగమ్మ, రాజమ్మ, అండాలు తదితరులున్నారు.

### యాచారం మండల పరిధిలోని మంతన్‌గౌరెల్లిలో..

**యాచారం ఫిబ్రవరి4,ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 16న జరిగే గ్రామీణ బందును జయప్రదం చేయాలని సిఐటియు,రైతు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పేర్కొన్నారు.ఆదివారం యాచారం మండల పరిధిలోని మంతన్ గౌరెల్లి గ్రామంలో సిఐటియు,రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వరనయంలో 16న జరిగే గ్రామీణ బంద్‌కు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్యనాయకులు రైతు సంఘం మండల అధ్యక్షుడు తావు నాయక్,సిఐటియు మండల కన్వీనర్ ఎస్ చందు నాయక్, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు కందుల శ్రీరాములు పాల్గొని మాట్లాడారు. మాజీ సర్పంచ్ కేశయ నాయక్, వార్డుమెంబర్ యాట శ్రీనివాస్,లాలు సరోజ,లలిత,కిషన్,బిక్కు రాము,రైతులు వ్యవసాయ కూలీలు,కార్మికులు పాల్గొన్నారు



బంద్‌కు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేస్తున్న దృశ్యం

